## కూతురిపై లైంగికదాడి.. తండ్రికి 20 ఏళ్ల జైలు

**తీర్పునిచ్చిన హనుమకొండ జిల్లా జడ్జి ■ ఎల్కతుర్తి మండలంలో ఘటన**

ఎల్కతుర్తి, డిసెంబర్ 10: కూతురిపై లైంగికదాడికి పాల్పడిన తండ్రికి 20 ఏండ్ల జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి బీ అపర్ణాదేవి శనివారం తీర్పునిచ్చారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన నిందితుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. కుమార్తె హనుమకొండలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ వేసవి సెలవుల్లో ఇంటికి వచ్చింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కూతురిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాధితురాలు ఏడుస్తూ భయం భయంగా ఉండడం గమనించిన తల్లి ఏమైందని అడగ్గా, జరిగిన విషయాన్ని తల్లికి చెప్పింది. దీంతో తల్లి ఎల్కతుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరిపారు. బాలిక వివరాలు చెప్పడంతో పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో భాగంగా నేరం రుజువు కావడంతో తండ్రికి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.10వేల జరిమానా విధించారు. బాధితురాలికి రూ.4లక్షల పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి తీర్పునిచ్చారు. కాగా కేసును పర్యవేక్షిస్తూ నిందితుడికి శిక్ష పడేలా చేసిన ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై రాజుకుమార్, కోర్టు కానిస్టేబుల్ రవిని పోలీస్ అధికారులు అభినందించారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**REAL ESTATE**

**కమర్షియల్ బిల్డింగ్ లీజు/ రెంటు**



★హన్మకొండ-కరీంనగర్‌కు వెళ్లే మేన్‌రోడ్డుకు, చింతగట్టు R.T.O & O.R.R. కు దగ్గర 33x110 (3600 Sft.) ఓపెన్ కమర్షియల్ బిల్డింగ్ షోరూంలకు (2&4) Any కమర్షియల్ (గ్లాస్‌మార్ట్స్, ప్లైవుడ్స్, రెస్టారెంట్స్, హాస్పిటల్స్‌కు అనుకూలం) గలది. Lease/ Rent కు ఇవ్వబడును. Cont. 9866324417.
NTW-321477

**కుడా లే-అవుట్ ప్లాట్లు అమ్మకం**



★GWMC పరిధి ధర్మారం, నర్సంపేట్ రోడ్ న్యూ వెంచర్ 20 ఎ. బుకింగ్ మొదలైంది. మా పాత వెంచర్లో రీసెలింగ్ ప్లాట్లు కలవు. వరంగల్ కీర్తి నగర్, ఆరేపల్లి, చింతగట్టు, ఓగ్లాపూర్, ఘన్‌పూర్ (స్టే), O/o. సుబేదారి, HNK. T.స్వామి. సెల్: 9618331226.
NTW-5805

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**CHANGE OF NAME**

I, the undersigned **KHAN ABDUL ABID** (New Name) previously called **ABDUL ABID KHAN** (Old Name), and Residing at H.No. 11-23-792, L.B. Nagar, Warangal Dist. T.S. India, and solenbly declare.

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# ‘పశ్చిమ’ ప్రజలకు రుణపడి ఉంటా..

- **నా గెలుపునకు కృషి చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు**
- **విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 10: తనను ఎమ్మెల్యేగా గెలిపించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా హనుమకొండ వచ్చిన సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం పలికారు. డీజిల్‌కాలనీ నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఫాతిమానగర్‌లోని మదర్ థెరిస్సా విగ్రహానికి, కలెక్టర్ బంగ్లా వద్ద ఉన్న కీర్తి స్థూపం, అదాలత్ జంక్షన్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం, కాళోజీ జంక్షన్ వద్ద ఉన్న కాళోజీ నారాయణరావు కాంస్య విగ్రహానికి, అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. తన గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు ప్రజలు కాంగ్రెస్‌కు అధికారాన్ని ఇచ్చారని, ఇప్పుడు ప్రజల రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని వెల్లడించారు. అందులో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగానే ఆరు గ్యారెంటీల్లో రెండింటిని అమలులోకి తెచ్చారని అన్నారు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10లక్షల వరకు పెంచాని తెలిపారు. మిగతా నాలుగు గ్యారెంటీలను త్వరలోనే ప్రభుత్వం అమలులోకి తీసుకువస్తుందన్నారు. కాగా, ర్యాలీగా వచ్చిన ఎమ్మెల్యే నాయినికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందజేస్తూ, షేక్‌హ్యాండ్ ఇస్తూ, అభినందనలు తెలిపారు. కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, రజాలీ, పోతుల శ్రీమన్నారాయణ, బంక సంపత్‌యాదవ్, సరళ, నాయిని లక్ష్మారెడ్డి, ప్రణీత్, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.



ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ

### కాజీపేటలో ఘన స్వాగతం

కాజీపేట: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి జిల్లాకు విచ్చేసిన నాయిని రాజేందర్‌రెడ్డికి డీజిల్ కాలనీ చౌరస్తా, కాజీపేట పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. డీజిల్ కాలనీ చౌరస్తా నుంచి నగరానికి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, ఈవీ శ్రీనివాస్, అరూరి సాంబయ్య, చిలుకపాటి శివకుమార్, దువ్వ రాజు పాల్గొన్నారు.

### భద్రకాళీని దర్శించుకున్న నాయిని

వరంగల్ : నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ అమ్మవారిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నగరానికి విచ్చేసిన ఆయన ఆదివారం కుటుంబంతో కలిసి ఆయన భద్రకాళీ ఆలయానికి విచ్చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత వల్లభ గణపతిని దర్శించుకున్న ఆయన భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నాయిని దంపతులకు ఆలయ మహామండపంలో అర్చకులు మహా ఆశీర్వచనం ఇచ్చి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించారు. కాంగ్రెస్ నాయకులు ఈవీ శ్రీనివాస్, ఆలయ ఈవో శేషుభారతి పాల్గొన్నారు.

## ఫ్లెక్సీల ఏర్పాటుపై కాంగ్రెస్ నాయకుల తోపులాట

కాజీపేట: ఫ్లెక్సీల ఏర్పాటు కాంగ్రెస్ పార్టీలో రెండు గ్రూపుల మధ్య ఆదివారం గొడవకు దారితీసింది. పశ్చిమ ఎమ్మెల్యేగా నాయిని రాజేందర్‌రెడ్డి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా కాజీపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఒక గ్రూపు కాజీపేట చౌరస్తా, బాపూజీనగర్, రోడ్డు డివైడర్ మధ్య ఫ్లెక్సీలు పెట్టారు. ఇంకో గ్రూపు వారు తమ ఫ్లెక్సీల ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరినా వినలేదు. దీంతో ఆయా చోట్ల ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై మరో గ్రూపు వారు తమ ఫ్లెక్సీలను కట్టారు. ఈ క్రమంలో తమ ఫ్లెక్సీలపై ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించగా రెండు గ్రూపుల నాయకులు వాగ్వాదానికి దిగారు. ఈ సమయంలో కార్యకర్తల మధ్య తోపులాట జరగ్గా ఆ ప్రాంతం ఘర్షణ వాతావరణం నెలకొంది.

## పరారైన వ్యక్తి కోసం గాలింపు

హసన్‌పర్తి, డిసెంబర్ 10: హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ నుంచి పారిపోయిన కొత్తగూడెం జిల్లా ఇల్లెందుకు చెందిన ఇర్ఫాన్‌ను పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అతడు చెన్నైలో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో గాలిస్తున్నారు. అతడి కోసం హసన్‌పర్తి పోలీసులు చెన్నై బయల్దేరి వెళ్లినట్టు తెలిసింది. ఎలాగైనా సరే అతడిని పట్టుకుని పోలీస్ అధికారుల ముందు ప్రవేశపెట్టాలనే తలంపుతో హసన్‌పర్తి పోలీసులు ఉన్నారు.

## వరిగడ్డి వాము దగ్ధం

పర్వతగిరి, డిసెంబర్ 10: మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ మూడుతండాలో ఆదివారం మూడు వెంకన్నకు చెందిన ఐదు ఎకరాల వరిగడ్డి వాము ఆదివారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని కాలిపోయింది. తన పశువులు మేతకు ఇబ్బంది పడాల్సివస్తుందని బాధితుడు వాపోయాడు. సర్పంచ్ ఇస్లావత్ రమేశ్‌నాయక్ పరిశీలించి రైతుకు ధైర్యం చెప్పారు.



కాలిపోయిన వరి గడ్డి వామును పరిశీలిస్తున్న సర్పంచ్ రమేశ్‌నాయక్

# కొండ దిగిన కోడి

- **భారీగా పడిపోయిన చికెన్ ధరలు**
- **ప్రస్తుతం విత్‌స్కిన్ కిలోకు రూ.120, స్కిన్‌లెస్ రూ.140**
- **ఎన్నికల సమయంలో రూ.250కి పైనే..**
- **కార్తీక మాసం, అయ్యప్ప దీక్షలతో పడిపోయిన ధరలు**

జనగామ రూరల్, డిసెంబర్10 : నిన్న, మొన్నటి వరకు ఆకాశాన్నంటిన చికెన్ ధరలు ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయి. రోజురోజుకూ ధరలు పడిపోతుండడంతో వ్యాపారు లు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలల క్రితం వరకు చికెన్ ధరలు చుక్కలు చూపించాయి. ప్రస్తుతం ఎన్నికలు పూర్తవడం, కార్తీకమాసం, అయ్యప్ప, హనుమాన్, భవా నీ మాలలు వేస్తుండడంతో మాంసం అమ్మకాలు తగ్గి ధరలు పడిపోయాయి. ప్రస్తుతం విత్ స్కిన్ రూ.121, స్కిన్‌లెస్ రూ.140, లైవ్ కిలో రూ.90 చొప్పున అమ్మకాలు చేస్తున్నారు. రెండు నెలల క్రితం విత్ స్కిన్ రూ.240, స్కిన్‌లెస్ 260, బోన్‌లెస్ రూ. 450, లైవ్ రూ.150 ఉంది. ఇప్పుడు చికెన్ తక్కువ ధరకే దొరుకుతుండడంతో మాంసం ప్రియులు ఖుషీ అవుతుండగా, కోళ్ల వ్యాపారులు మాత్రం నష్టాల పాలవుతున్నారు. చికెన్ ధరలు తగ్గడానికి వ్యాపారు లు పలు కారణాలు చెబుతున్నారు. కోళ్లు ఎద్ద సైజ్‌కు వచ్చాక కచ్చితంగా అమ్మాలి. లేకుంటే వాటికి మేత ఎక్కువగా పెట్టడంతో పాటు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ తగ్గి, కోళ్లు భారీగా రావడంతో ధర తగ్గింది. ఎన్నికల నేపథ్యంలో డిమాండ్ ఉంటుందని వ్యాపారులు పెద్ద ఎత్తున ఫీడ్ వేశారు. తీరా ఎన్నికల్లో అనుకున్న స్థాయిలో కోళ్లు అమ్ముడు కాలేదు. ఎన్నికలు ముగియడంతో ధర పడిపోయింది. దీంతోపాటు ప్రస్తుతం కార్తీక మాసం, అయ్యప్ప, హనుమాన్, భవానీ మాలలు, పూజలు ఉండడంతో మాంసం అమ్మకాలు తగ్గాయి.



### నష్టాల్లో పౌల్ట్రీ యజమానులు

ధరలు, అమ్మకాలు పడిపోవడంతో పౌల్ట్రీ వ్యాపారులు తీవ్ర నిరాశలో ఉన్నారు. రోజురోజుకూ ధరలు తగ్గుతుండడంతో నష్టాలను చవిచూస్తున్నారు. ఎన్నికల సమయంలో ఉత్పత్తి భారీగా పెంచారు. కానీ, అందుకు తగినట్లు అమ్మకాలు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. లాభాలు రావడం పక్కనపెడితే రెండింతలు నష్టాలు వచ్చాయని వాపోతున్నారు. కిరాయి, లేబర్, ఇతర ఖర్చులు భరించాల్సి వస్తుందన్నారు. కార్తీకమాసం, మాలధారణలు ముగిస్తే ధరలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అదే జరిగితే నష్టాల నుంచి గట్టెక్కుతామని వ్యాపారులు చెబుతున్నారు.